అమృత్ కిరణ్ కథలపోటీలో సాధారణ ప్రచురణకు ఎంపికైన కథ

# ప్రేమ ప్రేమని ప్రేమిస్తుంది

-సూరేపల్లి విజయ

అపర లక్ష్మీదేవిలా నుదుట కాసంత బొట్టుతో ఉన్న జానకమ్మ కాఫీ కప్పుతో భర్త దగ్గరకు వచ్చి "ఏవండి త్వరగా బజారుకెళ్ళి కూరగాయలు తీసుకుని రండి. చాలా పనులున్నాయి" అని చెప్పి హడావుడిగా పెరట్లోకి వెళ్ళి గారెల కోసం పెసర పప్పు రుబ్బటం ప్రారంభించింది.

భార్య చేసే హడావుడికి రామయ్య గారు నవ్వు కున్నారు.

తన కొడుకు 'రవి' దగ్గర నుండి 'వస్తున్నానంటూ' ఉత్తరం వచ్చిన దగ్గర నుండీ ఆమె అసలు నిద్రపోవడం లేదు.

తన మాటే వేదంగా, తననే దైవంగా తన కోసమే బ్రతికే భార్య మాట కాదనలేడు. గతమంతా కళ్ళ ముందు మెదిలింది.



ఉన్న ఒక్కగానొక్క కొడుకు, ఆలస్యంగా పుట్టిన 'రవి' అంటే జానకమ్మకు పంచప్రాణాలు.

రవి ఏది కోరినా కాదనలేదు. స్టేట్స్ వెళ్తానంటే వాళ్ళ తాహతుకు మించినదైనా రవి మాట తీసివేయకుండా పంపించాలని పట్టుపట్టింది.

తనకు ఇష్టం లేకపోయినా ఉన్న పొలం అమ్మి రవిని అమెరికా పంపించారు. తను రిటైరయి వచ్చే పెన్షన్‌తో కాలం వెళ్ళదీస్తున్నారు.

రామయ్యగారు సంచి పట్టుకొని బజారుకెళ్ళారు. ఎదురుపడిన వాళ్ళంత "మాష్టారూ, అబ్బాయి వస్తున్నాడట" అంటూ పలకరించారు. చెదరని చిరునవ్వే ఆయన సమాధానం.

తాజా కూరగాయలు తెచ్చి జానకమ్మ చేతికిస్తూ "అనవసరంగా హైరాన పడకు. ఇన్నాళ్ళూ అమెరికాలో ఉన్నవాడు ఏం తింటాడో ఏమో" అన్నారు.

"మీకేం తెలుసు వాడి గురించి? పెసర గారలంటే వాడికి ఎంత ఇష్టమనుకున్నారు. సున్ని ఉండలుంటే పప్పా వదిలి పెట్టడు. ఇక గుత్తి వంకాయ కూర ఉంటే గిన్నె ఖాళీఐపోవాల్సిందే. వాడు ఇన్నాళ్ళూ అక్కడ ఏం తిన్నాడో ఏమో అన్నీ చేసి పెట్టకపోతే నా మనసు ఎట్లా ఊరుకుంటుందండి?" అన్నది.

"అదికాదు జానకీ! అక్కడి పద్ధతులకు అలవాటు పడిపోయుంటాడు. ఇవన్నీ ఏం తింటాడు? అసలే నీ ఆరోగ్యం బాగాలేదు ఎక్కువ శ్రమపడకు" అంటూ స్నానానికి వెళ్ళిపోయారు. అయినా జానకమ్మ భర్త మాట లెక్కచేయకుండా ఉదయం నుండీ మడి కట్టుకొని అన్నీ చేస్తూనే ఉంది.

★ ★ ★

మధ్యాహ్నం పన్నెండు గంటల సమయంలో ఇంటి ముందు కారాగింది. కారు చప్పుడు విని భార్యా భర్తలు బయటకు వచ్చారు.

రవితో పాటు ఒకమ్మాయి దిగింది. గోధుమ వర్ణంలో ఉన్న వెంట్రుకలు, బాబ్డ్ హెయిర్ మోకాళ్ళు దాటని గౌనుతో ఉంది.

జానకమ్మ స్థాణువైంది.. రామయ్య గారు కట్రాటే

అయ్యారు.

భార్యాభర్తలు ఊహించని సంఘటన.

ముందుగా రామయ్యగారు తేరుకున్నారు. తూలి పోతోన్న భార్య పరిస్థితి చూసి గుండె దిటవు పర్చుకో మన్నట్టు భుజం చుట్టు చేయివేసి ఆమె పడిపోకుండా పట్టుకున్నారు.

ఇవన్నీ ఏమీ పట్టించుకోని రవి లోపలికి వస్తూ "నాన్న గారు, అనుకోకుండా పెళ్ళిచేసుకున్నాను. ఈమె పేరు లూసీ. మీరు అంగీకరిస్తారనే నమ్మకంతోనే తీసుకొని వచ్చాను" అన్నాడు.

ఇప్పుడు ఏమన్నా ప్రయోజనం లేదని గ్రహించిన రామయ్య గారు "రండి లోపలికి" అన్నారు గంభీరంగా.

జానకమ్మగారు భర్తనే అనుసరించింది. అందరూ లోపలికెళ్ళారు.

పల్లె వాతావరణంలో ఉన్న ఆ ఇంటి పరిసరాలను వింతగా చూస్తోంది లూసి.

'ఇక్కడ ఏ.సి. ఫోమ్ బెడ్ ఏమీ లేవనుకుంటా' ఇంగ్లీషులో చెప్తోంది.

రామయ్యగారి ఆకారాన్ని చూసి, ఇంగ్లీషు రాదను కున్నట్టుంది.

## పరిచయం



పేరు :సూరేపల్లి విజయ

నివాసం : మెదక్

అనుభవం : యండమూరి వీరేంద్రనాథ్ గారి దర్శకత్వంలో రూపొందిన అక్షరజ్యోతి అనే టీ.వీ.సింగిల్ ఎపిసోడ్‌లో నటించాను. పలు సాంఘిక సంక్షేమ కార్యక్రమాల్లో పాల్గొన్న నాకు ప్రతిష్టాత్మకమైన 'యునెస్కో క్లబ్' రేపల్లె వారు గౌరవ సభ్యత్వం ఇచ్చారు.

అడ్రస్
సూరేపల్లి విజయ
ఇ.నెం.1-9-11/9బి/1,
అజాంపూర్ వీధి,
మెదక్ జిల్లా -502 110.

'ఇక్కడ ఇలాగే ఉంటుంది' రవి చెప్తున్నాడు.

జానకమ్మ కాస్త లోక జ్ఞానం తెలిసిన మనిషి కనుక ఆమెకి వాళ్ళ మాటలు అర్థం అవుతూనే ఉన్నాయి.

రవి స్నానం చేసి వచ్చాడు. లూసి ముఖం, చేతులూ మాత్రమే కడుక్కుంది.

ఒక మాదిరి టేబుల్ మీద జానకమ్మ వాళ్ళకు భోజనం ఏర్పాటుచేసింది.

ఆమె చేసిన వన్నీ ఆ టేబుల్ మీద పెట్టింది.

రెండు ప్లేట్లలో గారెలూ, లడ్డులూ, పులహోర వడ్డిస్తూంటే లూసీ వాటిని వింతగా చూస్తోంది.

రవి "ఏమిటమ్మా ఇవన్నీ? ఇంత నూనెతో చేసినవి తింటే ఆరోగ్యం పాడవదూ" అంటూ అన్నీ పక్కకు పెట్టి వాళ్ళు తెచ్చిన శాండ్ విచస్ చెరొకటీ తిన్నారు.

రవి మాత్రం కాస్త పెరుగన్నం తిన్నాడు.

జానకమ్మ అంతా ఆశ్చర్యంగాను, అయోమయం గాను చూస్తూ 'నా కొడుకేనా' అనుకుంది.

ఎప్పుడు భోజనంలోకి ఏదైనా ప్రత్యేకంగా ఉంటేగాని తినేవాడు కాదు.

చేసిన వంటలన్నీ ఆమెను వెక్కిరిస్తున్నట్టుగా ఉన్నాయి.

రామయ్యగారిలో ఉన్న తండ్రి మనసు బాధగా మూలిగింది.

* * *

రవి బట్టలు వేసుకుని "అమ్మా, లూసీ మన దేశంలో చూడవలసిన వన్నీ చూస్తానంటోంది. అన్నీ చూశాక తిరిగి అమెరికా వెళ్ళిపోతాం" అన్నాడు.

రవి మాటల్లో ఆప్యాయత గాని, అభ్యర్థన గాని ఏమీ కనిపించలేదు.

వెళ్తున్నామని చెప్పి ఇద్దరూ కార్లో వెళ్ళిపోయారు.

భార్యాభర్తలు అలా చూస్తూ నిలబడిపోయారు.

కారు వెళ్ళిపోయిన తర్వాత జానకమ్మ బోరున ఏడ్చారు.

ఆమెను ఓదార్చటం ఆయన తరంకాలేదు. ఆమె మనసుకు తగిలిన గాయం సామాన్యమైనది కాదని ఆయనకి తెలుసు.

"పిచ్చిదానా! బాధ నీకేనా? నాకు మాత్రం లేదా! ఏం చేస్తాం పరిస్థితులకు అనుగుణంగా మనమూ మారిపోవాలి. ఆప్యాయతలూ, మమతలూ పెంచుకోకూడదు. మనకు ఎవ్వరూలేరు. చివరిదాకా నీకు నేనూ, నాకు నీవూ. మన బాధ్యత మనం చేశాం. రెక్కలు వచ్చి ఎగిరిపోయాడు" అని చెప్పి ఆమెని పొదవి పట్టుకుని లోపలకి తీసుకొని వెళ్ళాడు.

* * *

కారు వేగంగా వెళ్తోంది.

## టిక్కెట్

రైల్లో టి.టి.ఇ.: "టిక్కెట్ ఎక్కడ?"

ప్రయాణికుడు: "బుకింగ్ కౌంటర్లో అడగండి, ఎన్ని కావల్సినా ఇస్తారు!"

-పి.వి.మురళీకృష్ణ
ఇ.నెం.16-11-418/3/2
ఆంధ్ర లా టైమ్స్ దగ్గర
దిల్‌సుఖ్‌నగర్
హైదరాబాద్.

"లూసీ, నీలో ఏదో మార్పు కన్పిస్తోంది. ఎన్ని ప్రదేశాలు తిరిగినా నువ్వు మామూలుగా లేవు. ఎనీ ప్రాబ్లమ్" అడిగాడు రవి. ఆమెను సాలోచనగా.

"రవీ, ఇక్కడి కల్చర్ నాకు చాలా నచ్చింది. ఆగ్రాలో భార్య కోసం కట్టించిన ప్రేమ చిహ్నం 'తాజ్‌మహల్' నా మనసును కదిలించింది. ఇక్కడ ప్రేమకున్న పవిత్రత, విలువ నాకు తెలిసింది. నేను ఇండియన్ కాకపోయినా, ఇండియన్ని పెళ్ళిచేసుకున్నందుకు గర్వపడుతున్నాను. ముఖ్యంగా మీ అమ్మా నాన్నల అమాయకత్వం, ప్రేమ నేను అసలు మరిచిపోలేకపోతున్నాను. మనం వస్తూంటె వాళ్ళ కళ్ళలో కన్పించిన కన్నీటి తెర ఇంకా నన్ను వెంటాడుతుంది. రవీ! నా కోసం నీ అలవాట్లన్నీ మానుకున్నావు. ప్రేమంటే అదే. ఇప్పుడు నీకోసం నన్ను నేను పూర్తిగా మార్చుకుం టాను. మనం ఆ ఇంటికి వెళ్ళిపోదాం. ఆ ఇంటి ఆహ్లాదకరమైన వాతావరణంలో, వాళ్ళ సుఖ సంతోషాలను మనం పంచుకుందాం. నా మాట కాదనకు రవి ప్లీజ్" అంది.

లూసీ మాటలు రవిని కదిలించివేశాయి. "నిజమే నేను నా కన్న వాళ్ళు అని కూడ ఆలోచించలేదు. నువ్వు ఎంత చక్కగా అర్థం చేసుకున్నావు. నీ ఉన్నత సంస్కారం ముందు నేను చాలా అల్పుడిని. పద, నీవు కోరినట్టే మన ఇంటికి వెళ్దాము." అన్నాడు కారు స్లో చేస్తూ.

* * *

'అమ్మా' అన్న పిలుపుకు జానకమ్మ తిరిగి చూసింది.

ఒక్కక్షణం ఆమె తన కళ్ళను తానే నమ్మలేకపోయింది. ఎదురుగా కొడుకునీ, చీర కట్టుకుని ఉన్న కోడలినీ చూస్తూ నిలబడిపోయింది.

"అత్తగారూ, మేము ఇక్కడే ఉండిపోతాం"! అన్న లూసీ మాటలకు జానకమ్మ, రామయ్యగారి కళ్ళు ఆనంద బాష్పాలు రాల్చాయి!

-ఎస్.విజయ
ఇ.నం.1-9-11/9బి/1,
అజంపూరి వీధి
మెదక్-502 110.
ఫోన్:7543 (08452)